# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 193 | వరంగల్ | మంగళవారం, 21 ఏప్రిల్ 2026 | పేజీలు : 02






## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జనగామ, పాలకుర్తి వాణి: ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్ తో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. 224 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఎక్సైజ్ ఎస్పీ అనిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బసవేశ్వరుడికి కవిత నివాళి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : బసవేశ్వరుడి జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. త్యాగాలు, సేవలను అనుకుని ఆడారు.


పాలకుర్తిలో బసవేశ్వరుడికి నివాళి


# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. పాలకుర్తి, కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక నాయకులు, అధికారులు హాజరయ్యారు. 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. 50,05,800/మొత్తాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు జాప్యంపై బీజేపీ నిరసన

పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి: పాలకుర్తి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోళ్లపై బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర నేత లేగ రామ్మోహన్ రెడ్డి తో పాటు నాయకులు మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం కొనుగోలు జాప్యంపై నేతలు రాజీవ్ చౌరస్తాలో ప్రధాన రోడ్డుపై బైఠాయించి నిరసన ప్రదర్శన చేపట్టారు. అమ్మకాలను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రైవేట్ వ్యాపారుల దందా కొనసాగుతుందని నాయకులు ఆరోపించారు. మారం రవికుమార్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## నిన్న బోథ్ మాజీ ఎమ్మెల్యే..
# నేడు మెదక్ జెడ్పీ మాజీ చైర్మన్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ జాగృతిలో వలసల జోరు కొనసాగుతూ ఉంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో నిన్న బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు కండువా కప్పుకున్నారు. నేడు మెదక్ జెడ్పీ మాజీ చైర్మన్ కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బాలయ్య తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతికి అనుకూలంగా నినాదాలు చేశారు. తెలంగాణ డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ సహా పలువురు ఇండిపెండెంట్ జర్నలిస్టులు జాగృతిలో చేరారు. దళిత జస్టిస్ ఫోరం చైర్మన్ మేడి నరేశ్, బతుకమ్మ పార్టీ అధ్యక్షుడు కె. మణిపాల్ రెడ్డి తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు.





## బసవేశ్వర జయంతి వేడుకలు



**జనగామ, పాలకుర్తి వాణి:** సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బిజీ బిజీ పర్యటన



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోమవారం మండలంలో బిజీ బిజీ గా పర్యటించారు. అంగడిలో కూరగాయలు కొని ప్రజలతో మాట్లాడారు. చౌరస్తాలో టీ తాగారు, కార్యకర్తలు స్థానికులతో కాసేపు ముచ్చటించారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. తీగారంలో రెండు పడక గదుల ఇండ్ల నూతన గృహప్రవేశానికి హాజరై మాట్లాడారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341